ఎన్నికల వ్యయ పరిశీలన పక్కాగా ఉండాలి: కలెక్టర్

పార్వతీపురం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వ్యయ పరిశీలన పక్కాగా ఉండాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. సహాయ వ్యయ పరిశీలకులుగా నియమితులైన అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే సహాయ వ్యయ పరిశీలకుల పని ప్రారంభమవుతుందన్నారు. పోటీల్లో ఉన్న ప్రతి వ్యక్తికి సంబంధించిన వ్యయాలు ప్రతి పైసా రికార్డు కావాల్సిందేనన్నారు. ఎన్నికల వ్యయ నిబంధనలపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో జి.కేశవనాయుడు పాల్గొన్నారు.

టీడీపీలో జోష్





- జిల్లాలో శంఖారావం విజయవంతం
- శ్రేణులు, ప్రజల నుంచి విశేషస్పందన
- 'మన్యం' అభివృద్ధికి లోకేశ్ హామీ
- ఇదే దూకుడుతో ఎన్నికల బరిలోకి

పార్వతీపురం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో రెండు రోజుల పాటు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నిర్వహించిన శంఖారావం కార్యక్రమం విజయవంతమైంది. నాలుగు నియోజవర్గాల్లోనూ శ్రేణులు, ప్రజల నుంచి విశేషస్పందన రావడంతో నూతనోత్సాహం నెలకొంది. ఇదే దూకుడుతో ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా సరికొత్త జోష్‌తో కార్యకర్తలు ముందుకు సాగుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో, 14న పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల్లో లోకేశ్ శంఖారావం కార్య క్రమం నిర్వహించారు. ఈ సభల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వైసీపీ పాలనలో అవినీతి ఏ విధంగా జరిగిందో, బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు ఏ విధంగా అన్యాయం చేసిందో స్పష్టంగా ప్రజలకు వివరించారు. జీవో నెంబర్-3 రద్దు చేయడంతో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆ జీవోను తిరిగి అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. దీంతో ఈ ప్రాంత గిరిజనుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పాలకొండ నియోజకవర్గంలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ పాలనలో చేసిందేమీ లేదని లోకేశ్ వెల్లడించారు. తోటపల్లి కాలువలను ఆధునికీకరించడంతో పాటు సీతంపేట ఆసుపత్రి అభివృద్ధి, నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా స్థానికంగా చర్యలు తీసుకుంటామని లోకేశ్ ఇచ్చిన హామీ ఈ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఊరటనిచ్చింది. కురుపాం నియోజకవర్గాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని గణంకాలతో సహా శంఖారావంలో వివరించారు. తోటపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది చంద్రబాబేనని చెప్పారు. ఈ నియోజకవర్గంలో ఉద్యాన కళాశాల నిర్మాణంతో పాటు గిరిజన ప్రాంతాలకు రహదా రులు, ఐటీడీఏ పరిధిలో వైటీసీలను ఏర్పాటు చేసింది కూడా చంద్రబాబేనని వివరించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కురుపాం నియోజకవర్గానికి అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేపడతామని లోకేశ్ హామీనిచ్చారు. ముఖ్యంగా తోటపల్లి రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నాగూరు తదితర గ్రామాల ఆయకట్టు రైతులకు సాగునీటిని అందిస్తామని, పూర్ణపాడు-లాబేసు వంతెన పూర్తి చేస్తామని, జంఘావతి రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో జరి గిన శంఖారావం కార్యక్రమంలో ప్రజలపై లోకేశ్ వరాలు జల్లు కురిపించారు. బైపాస్ రహదారి నిర్మిస్తామని, డంపింగ్‌యార్డు తరలిస్తామని, జంఘావతి ప్రాజెక్టు ద్వారా సీతానగరం, బలిజిపేట మండలాల రైతులకు సాగునీరు అందిస్తామని, పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటిని సరఫరా చేస్తామని సీతానగరం వంతెన పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా సాలూరు నియోకవర్గంలో లారీ యజమానులకు ఊరట కలిగించేలా దేశంలోనే అతి తక్కువ పన్ను ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని లోకేశ్ హామీ ఇచ్చారు. తమ నాయకుడు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలపై నాలుగు నియోజకవర్గాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనం దం వ్యక్తం చేసున్నారు. ఎన్నికల్లో తమ పార్టీకి విజయం తథ్యమని భావిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో టీడీపీ పరిస్థితి ఒక విధంగా ఉండేదని, అయితే లోకేశ్ పర్యటన అనంతరం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు కూడా స్పష్టం చేస్తున్నారు.

రథసప్తమికి సర్వం సిద్ధం

- సూర్యపీఠంలో ఏర్పాట్లు పూర్తి





రథసప్తమికి ముస్తాబైన సూర్యభగవానుడి ఆలయం (ఇన్‌సెట్‌లో) ఆదిత్యుడు

పార్వతీపురం టౌన్, ఫిబ్రవరి 15: జిల్లా కేంద్రంలోని సూర్యపీఠంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వసిద్ధం చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 5 గంటలకు సూర్యపీఠం పీఠాధిపతి వేమకోటి నరహరశాస్త్రి ఆధ్వర్యంలో రుత్వికుల వేదమంత్రోశ్చరణల మధ్య శ్రీఉషా, పద్మిని ఛాయా సూర్యభగవానునికి సుప్రభాత సేవ నిర్వహించనున్నారు. ప్రాతకాలార్చన అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఉదయం 8 గంటలకు సౌరదీక్షాపరులతో రుత్వికులు స్వామివారికి క్షీరాభిషేకాలు చేస్తారు. ఆదిత్యుని కల్యాణంతో పాటు సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ, రాత్రి 7 గంటలకు ఊంజల్ సేవ, పూలంగి సేవ నిర్వహించనున్నట్లు పీఠాధిపతి తెలిపారు. జిల్లాలో సూర్యభగవానుని ఆలయం ఒక్కటే ఉండడంతో ప్రతి ఏడాది రథసప్తమికి వేలాది మంది భక్తులు తరలివస్తారు.

20 నుంచి తోటపల్లి వేంకటేశ్వరుని కల్యాణ మహోత్సవాలు



మాట్లాడుతున్న ఈవో సూర్యనారాయణ

గరుగుబిల్లి: ఉత్తరాంధ్రలో చినతిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలను నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీవీ సూర్యనారాయణ తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ఈ నెల 19న సాయంత్రం 5 గంటలకు పూజలు ప్రారంభమవుతాయని చెప్పారు. 20న సాయంత్రం 4 గంటల నుంచి కల్యాణ ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 24వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చే భక్తులు కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు ముందుగా రూ.500 కార్యాల యంలో చెల్లించి రశీదు పొందాలన్నారు. 20న నిర్వహించే స్వామివారి కల్యాణంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

ఎక్కడికి వెళ్లిందో?

- చినమేరంగి కేజీబీవీ విద్యార్థిని అదృశ్యం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు



సిబ్బందిని విచారిస్తున్న జీసీడీవో రోజారమణి

జియ్యమ్మవలస, ఫిబ్రవరి 15: మండలంలోని చినమేరంగి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నుంచి విద్యార్థిని అదృశ్యం కావడం కలకలం రేపింది. 9వ తరగతి చదువుతున్న సామల స్వరూపరాణి (14) బుధవారం ఉదయం పాఠశాల నుంచి వెళ్లిపోయినట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి మరడాన శ్రీదేవి చినమేరంగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేజీబీవీ సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్వరూప రాణి బుధవారం ఉదయం సహచర విద్యార్థినులకు చెప్పి పాఠశాల నుంచి వెళ్లిపోయింది. దీంతో అప్రమత్తమైన ప్రత్యే కాధికారిణి శ్రీదేవి.. జీసీడీవో రోజారమణికి తెలియజేశారు. ఆ రోజు సాయంత్రం చినమేరంగి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చిన్నంనాయుడుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన తమ బృందంతో దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రస్తుతం విద్యార్థిని తల్లిదండ్రులు ఇచ్చిన వారి బంధువుల పేర్లు, ఫోన్ నెంబర్ల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థిని అదృశ్యమైన విషయాన్ని జీసీడీవో రోజా రమణి జిల్లా విద్యాశాఖాధికారికి, కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శికి తెలియజేశారు. గురువారం ఉదయం ఆమె కేజీబీవీని సందర్శించి బోధన, బోధనేతర సిబ్బందిని విచారించారు. విద్యార్థిని స్నేహితులను కూడా ఎంక్వైరీ చేశారు. త్వరలోనే విద్యార్థిని ఎక్కడ ఉందో తెలుసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

కన్నా.. నువ్వు లేక నేనుండలేనురా!

- కొడుకు మృతిని తట్టుకోలేక చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న తల్లి
- సాలూరులో విషాదం



చెరువులో తేలిన మృతదేహం

సరోజిని (ఫైల్)

సాలూరు, ఫిబ్రవరి 15: ఆ తల్లికి ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు అంటే ఎనలేని ప్రేమ అభిమానం. తనను ఎంతో ఇష్టంగా చూసుకునే కుమారుడు ఇక లేడు అన్న వార్త తెలుసుకొని ఆ తల్లి గుండె తల్లడిల్లింది. బిడ్డ లేని ఈ ప్రపంచంలో తాను ఎందుకు బతికి ఉండటం అనుకుందో ఏమోగాని చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద ఘటన గురువారం సాలూరు పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పట్టణంలోని 26వ వార్డు వెంకటేశ్వరకాలనీలో నివాసం ఉంటున్న బోనుమహంతి సరోజిని (65)కి నలుగురు సంతానం. ఇందులో ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భర్త మృతి చెందడంతో పెద్ద కుమారుడు శంకరరావు వద్దే సరోజిని ఉంటుంది. తల్లి అంటే శంకరరావుకు ఎంతో ఇష్టం. ఆమెకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి చూసుకునేవాడు. అయితే, ఈ నెల 9న మెదడు సంబంధిత వ్యాధితో విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శంకరరావు మృతి చెందాడు. ఈ విషయం తెలిసి సరోజిని తీవ్ర మనస్తాపానికి గురైంది. నిత్యం కొడుకును తలుచుకుని బాధపడుతుండేది. ఈ నేపథ్యంలో ఈ నెల 13న వేకువజామున 4 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి పట్టణ నడిబొడ్డున ఉన్న వడ్డాదివారి చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంది. ఇది తెలియని కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతకటం ప్రారంభించారు. గురువారం చెరువులో సరోజిని శవమై తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి ఎస్ఐ కేవీ సురేష్ చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు. సరోజినిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంత దయనీయమా?

- ప్రభుత్వ కార్యాలయాల్లో కానరాని మౌలిక సౌకర్యాలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు



తహసీల్దార్ కార్యాలయంలో మరుగుదొడ్ల దుస్థితి



నీటి సౌకర్యం లేని వెలుగు కార్యాలయం

(జియ్యమ్మవలస)

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస మౌలిక సౌకర్యాలు లేక అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, గృహ నిర్మాణశాఖ, పశు వైద్య, విద్యాశాఖ, వెలుగు కార్యాలయాలు అన్నీ పక్కపక్కనే ఉంటాయి. అయితే, ఏ కార్యాలయంలోనూ కనీస సౌకర్యాలు లేకపోవడంతో సంబంధిత అధికారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● తహసీల్దార్ కార్యాలయాన్ని నాలుగేళ్ల క్రితం రూ.90 లక్షలతో నిర్మించారు. దీన్ని 2021 డిసెంబరులో ప్రారంభిం చారు. కానీ ఇక్కడ మరుగుదొడ్లకు నీటి సదుపాయం లేక నిరుపయోగంగా పడిఉన్నాయి. ఇక్కడ పనిచేస్తున్న ఏ ఉద్యోగి అయినా మల, మూత్ర విసర్జనకు బహిరంగ ప్రదేశా లకు వెళ్లాల్సిందే. సిబ్బంది కూర్చోవడానికి కుర్చీలు కూడా సరైనవి లేని పరిస్థితి నెలకొంది. ● ఎంపీడీవో కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. దీంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ కూడా మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ లేక సిబ్బంది, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ● వెలుగు కార్యాలయం నిత్యం మహిళా సంఘాలతో రద్దీగా ఉంటుంది. ఇక్కడ కూడా మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ● మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, పశు వైద్య చికిత్సాలయాల్లో కూడా పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ కనీస సౌకర్యాలు లేక ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ● ముఖ్యంగా ఈ కార్యాలయాలకు ప్రహరీలు లేవు. దీంతో పరిసర ప్రాంతాల వారికి బహిరంగ మల, మూత్ర విసర్జనకు నిలయాలుగా మారాయి. పిచ్చి మొక్కలు తొలగించకపోవడంతో విష సర్పాలు లోపలకు వచ్చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

మోకాళ్లపై నిల్చుని.. కొమ్మలు తింటూ..

- సీహెచ్‌డబ్ల్యూల వినూత్న నిరసన
- 'ఆశా'లుగా గుర్తించాలని డిమాండ్



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న సీహెచ్‌డబ్ల్యూలు

బెలగాం, ఫిబ్రవరి 15: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ (సీహెచ్‌డబ్ల్యూ) వినూత్నంగా నిరసన తెలిపారు. రెండో రోజు గురువారం ఐటీడీఏ వద్ద మోకాళ్లపై నిల్చొని.. చెట్ల కొమ్మలు తింటున్నట్లు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా సంఘం కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వి.ఇందిరా మాట్లాడుతూ.. మారుమూల గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేకపోయినా, కొండలపైకి ఎక్కి గిరిజన మహిళలకు వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్‌డబ్ల్యూలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. వారిని ఆశాలుగా గుర్తించాలని, ఐటీడీఏ నుంచి రూ.10 వేలు వేతనం ఇవ్వాలని, ఆశాలకు వర్తింపజేసే అన్ని సౌకర్యాలను కల్పించాలని, యూనిఫాం ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీహెచ్‌డబ్ల్యూలకు సీపీఎం, సీఐటీయూ, గిరిజన సంఘ నాయకులు రెడ్డి వేణు, జి.వెంకటరమణ, రంజిత్ తదితరులు మద్దతు తెలిపారు. యూనియన్ నాయకులు మీనాక్షి, పార్వతి, కుసుమ, అప్పలనరసమ్మ పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించాల్సిందే

- సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద ఎన్‌జీవోల ఆందోళన



జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఎన్‌జీవో సంఘ నాయకులు

పార్వతీపురం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిందేనని ఏపీ ఎన్‌జీవో సంఘ నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ పిలుపు మేరకు గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎన్‌జీవో సంఘ నాయకులు ఆందోళన చేపట్టారు. పార్వతీపురంలోని జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు జీవీఆర్ఎస్ కిషోర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఏ, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవుల బకాయిలు, పీఆర్సీ ఏరియర్స్ చెల్లించాలని, సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో సంఘ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



లోకేశ్‌కు స్వాగతం పలుకుతున్న బంగార్రాజు

రామతీర్థం చేరుకున్న లోకేశ్

నెల్లిమర్ల: రామతీర్థం రామగిరి లేఅవుట్లో శుక్రవారం జరిగే శంఖారావంసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈమేరకు లేఅవుట్‌లో టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బస చేయనున్నారు. గురువారం రాత్రి శ్రీకాకుళం జిల్లా లావేరులో శంఖారావం సమావేశాన్ని ముగించుకుని ఇక్కడ చేరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో లోకేశ్‌కు స్వాగతంపలికారు. అక్కడికి చేరుకున్న పార్టీ నాయకులు,కార్యకర్తలతో లోకేష్ మాట్లాడారు. సువ్వాడ రవిశేఖర్, గడగల ఆనంద్‌కుమార్‌తోపాటు ముఖ్య నేతలతో లోకేష్ మాట్లాడారు. అక్కడకు చేరుకున్న వారితో సెల్ఫీలు తీసుకున్నారు. భోగాపురం సీఐ ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

టీడీపీలో నూతనోత్సాహం

- రాజాం, చీపురుపల్లి లోకేశ్ ఎన్నికల శంఖారావం సక్సెస్
- భారీగా తరలివచ్చిన టీడీపీ, జనసేన కేడర్
- కిటకిటలాడిన సభా ప్రాంగణాలు

రాజాం /రూరల్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ గురువారం రాజాం, చీపురుపల్లిలో నిర్వహించిన ఎన్నికల శంఖారావం సభలతో కార్యకర్తల్లో జోష్ నెలకొంది. రెండు చోట్ల బహిరంగసభలు విజయవంతమయ్యాయి. రాజాం, చీపురుపల్లి నియోజకవర్గాల పరిధిలోని మండలాల నుంచి వేలాది మంది తెలుగుదేశం, జనసేన పార్టీల అభిమానులు, పార్టీల కార్యకర్తలు, నాయకులతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జిల్లా వ్యాప్తంగాఉన్న రెండు పార్టీల క్యాడర్ తరలివచ్చింది. రాజాంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, కాపు కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ టీడీపీ నేత కొల్ల అప్పలనాయుడు, వంగర మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు, నాయకుడు బొత్స వాసుదేవరావు నాయుడు, నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకులంతా పాల్గొన్నారు. ఆరుగ్యారెంటీలకు సంబంధించిన మెటీరియల్ గురించి బూత్ కమిటీల సభ్యులు, గ్రామస్థాయి నేతలకు లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా లోకేష్‌ను పార్టీశ్రేణులు భారీ గజమాలతో సత్కరించి, కత్తిని బహుమతిగా అందజేశారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లోకేశ్ సభకు తరలివచ్చిన మెరకముడిదాం కార్యకర్తలు

చీపురుపల్లి: పట్టణంలో గురువారం జరిగిన శంఖారావం సభకు మెరకముడిదాం మండలానికి చెందిన కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఇటీవల టీడీపీ తీర్థం పుచ్చుకున్న కోట్ల సుగుణాకరరావు కార్యకర్తలను తీసుకు రావడంలో ప్రత్యేకంగా కృషిచేశారు. ఆయన నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో సభకు హాజరయ్యారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలతో వేదిక వద్దకు చేరుకున్న సుగుణాకరరావు లోకేశ్‌ను కలిసి కొద్ది సేపు మాట్లాడారు.



టీడీపీ, జనసేన శ్రేణులతో మాట్లాడుతున్న సుగుణాకరరావు



రాజాంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న లోకేశ్, నాగార్జున తదితరులు

చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు

- టీడీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్

రాజాం /రూరల్: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని రాజాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ తెలిపారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాలన సాగించడం ద్వారా దేశస్థాయిలో గుర్తింపు పొందారని చెప్పారు. బాబు హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో గానో అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, మం త్రులకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. గురువారం రాజాంలో నిర్వహించిన శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఒక్క టీచర్‌ను కూడా బదిలీచేసే సత్తాలేదని, మంత్రి ధర్మాన గుమస్తాను కూడా బదిలీ చేయలేడని, హోంమంత్రికి హోంగార్డును కూడా బదిలీచేసే అర్హత, స్థాయి లేదని ఆయన విమర్శించారు. మంత్రులకు అధికారాల్లేవన్నారు. జగన్ అవినీతి ప్రభుత్వాన్ని కూలదోయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీనాయకులు విశాఖలో నాలుగువేల కోట్ల భూదోపిడీకి పాల్పడ్డారని మురళీ ఆరోపించారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి: ఎన్నిరాజు

టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రాజాం ప్రాంత యువతకు విద్య ఉపాధి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని జనసేన నాయకుడు ఎన్నిరాజు కోరారు. రాజాంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా, యువతభవితే ప్రధాన అంశంగా టీడీపీ, జనసేన కలవాల్సివచ్చిందని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆరోపించారు. రాజాం-డోలపేట రహదారి విస్తరణ కోసం జనసేన ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహారదీక్షలు చేసినా స్థానిక ఎమ్మెల్యే జోగులు కనీసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లలేదని విమర్శించారు. ఈ రహదారికి సంబంధించి డోలపేటలో ప్రజలు ఎమ్మెల్యేను వెంబడిస్తే.. జగన్ ఆయన్ని పాయకరావుపేట వెళ్లగొట్టాడని తెలిపారు. ఇక్కడ పనికిరాని అభ్యర్థి అక్కడ ఎలా అర్హుడో జగన్‌కే తెలియాలని ఎన్నిరాజు ప్రశ్నించారు.

టీఏల సమస్యలు పరిష్కరించాలి

రాజాం: ఉపాధి పథకం సాంకేతిక సహాయకులు (టీఏ) ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎగ్జిక్యూటివ్ సభ్యులు టంకాల వైకుంఠం కోరారు.ఈ మేరకు రాజాంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరించడంతో పాటు జీతాలు చెల్లించి సేవలు వినియోగించుకుంటామని నారా లోకేశ్ హామీఇచ్చారు

టీడీపీలో చేరికలు



రాజాంలో టీడీపీ కార్యకర్తల సందడి

రాజాంలో శంఖారావానికి హాజరైన లోకేశ్ సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. పెనుబాక మాజీ సర్పంచ్ చీడిజగన్నాథం, పొట్నూరు గోపి, లక్ష్మీనారాయణ, చీడిగోపి, బింగి రమణ, సంతకవిటి మండలం గోళ్లవలస మాజీ సర్పంచ్ కొప్పల ఉమామహేశ్వరరావు, ముద్దూరుపేటకు చెందిన వావిలపల్లి మహేష్, రాజాంకు చెందిన వైసీపీ నాయకుడు కుప్పిలి శ్రీనివాసరావు, గార్లంకి బాలు, కుంబూరి రాంబాబు, లంకలపల్లి అప్పన్న, పిడుగు సురేష్, గంధవరపు చిరంజీవి, మాడుగుల కుమార్, వెంపటాపు నుగుణ, కె.అంజి టీడీపీలో చేరారు. పట్టణ టీడీపీ ప్రధానకార్యదర్శి శాసపు రమేష్‌కుమార్ ఆధ్వర్యంలోశంఖారావానికి పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

వంగర: రాజాంలో గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నిర్వహించిన శంఖారావానికి గ్రామాల నుంచి శ్రేణులు తరలివెళ్లాయి. అరసాడ, వంగర, కింజంగి,శి శివ్వాం తదితర గ్రామాల నుంచి భారీగా కార్యకర్తలు వెళ్లారు.



వంగర: అరసాడ నుంచి తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు



రాజాం: శంఖారావం సభకు తరలివచ్చిన పొనుగుటివలస యువత

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

జామి: మండలంలోని అలమండ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పత్తికొండ సత్యవతి(60) దుర్మరణం పాలైంది. అలమండ గ్రామానికి చెందిన సత్యవతి పాలు తీసుకునేందుకు ఇంటి నుంచి బయలుదేరింది. రోడ్డు దాటుతున్నక్రమంలో టిప్పర్‌లారీ ఢీకొట్టడంతో సత్యవతి అక్కడికక్కడే మృతి చెందింది. లారీవేగంగా వెళ్లిపోవడంతో ఎవ్వరుగుర్తించలేదు. ఎస్‌ఐ వీరబాబు కేసు నమోదుచేశారు.

లారీ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి..

కొత్తవలస:ఐరన్‌లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి గురువారం మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు..కొత్తవలస-శృంగవరపుకోట దారిలోని కొత్తవలస జంక్షన్‌లో గురువారం చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సీసాలు ఏరుకునే వ్యక్తిని ఎల్.కోట మండలంలోని మా మహామాయ కర్మాగారం నుంచి ఐరన్ లోడును తీసుకువస్తున్న లారీ ఢీకొంది. దీంతో శరీరం గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమైంది. మృతుని వయస్సు 50 నుంచి 55 సంవత్సరాలుఉంటుంది. ప్రాథమిక దర్యాప్తులో మృతుడు విజయనగరానికి చెందిన వ్యక్తిగా తెలిసింది.భార్య కుమారుడు, కుమార్తె ఉన్నట్టు సమాచారం. మృతునికి సంబంధీకులు ఎవరైనా ఉంటే కొత్తవలస పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలి. మృతదేహాన్ని శృంగవరపుకోట సీహెచ్‌సీ మార్చురీలో భద్రపరిచారు. ఈ మేరకు కొత్తవలస సీఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు.

11 మద్యం సీసాల స్వాధీనం

బాడంగి:బాడంగికి చెందిన పల్లా వెంకటరావు వద్ద 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్‌ఐ కొండలరావు తెలిపారు. సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్టు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

20 లీటర్ల సారాతో ఒకరి అరెస్టు

రేగిడి:సంకిలి వద్ద గురువారం 20లీటర్లసారాతో ఒకరు పట్టుబడినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. పొందురు మండలానికి చెందిన వ్యక్తి ద్విచక్రవాహనంపై రెండుక్యాన్లతో సీతంపేట నుంచి తీసుకువస్తుండగా అరెస్టుచేసినట్లు చెప్పారు.


సచివాలయ ఉద్యోగులను మార్చాలి

విజయనగరం దాసన్నపేట: రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను పక్క మండలాలకు మార్చాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. గురువారం విజయనగరంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ నిధులతో అప్పుడే ఎన్నికల ప్రచారం ప్రారంభించారని ఆరోపించారు.

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి: వీసీ

విజయనగరంరూరల్:విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని జేఎన్‌టీయూ గురజాడ వర్సిటీ వీసీ వెంకట సుబ్బయ్య పిలుపు నిచ్చారు. గురువారం కళాశాలలో బీసీడీఈ ఆధ్వర్యంలో ఓరియేంటేషన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బీసీడీఈ కార్యదర్శి ప్రొఫెసర్ దేవకుమార్, బీసీడీఈ కన్సలెంటెంట్ స్రిమాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, జీజే నాగరాజు పాల్గొన్నారు.

ముక్తికాంత్‌మిశ్రాకు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న ముక్తికాంత్‌మిశ్రా

పర్లాకిమిడి: పట్టణంలోని సెంచ్యూరియన్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ముక్తి కాంత్ మిశ్రాకు ఆస్ట్రేలియాకు చెందిన డైకిన్‌విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానంచేసింది.దేశంలో సెంచ్యూరియన్ విశ్వవిద్యాలయసంస్థల ద్వారా విద్యానైపుణ్యాభివృద్ధిని అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నందుకు ఈ గౌరవాన్ని అందిస్తున్నట్లు డైపిన్ యూనివర్సిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంచ్యూరియన్ యూనివర్సిటీఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ డీఎన్.రావు, వైస్‌చాన్సలర్ డాక్టర్ సుప్రియపట్నాయక్, డీన్ డాక్టర్ అనితపాత్రో.. ముక్తికాంత్ మిశ్రాకు అభినందనలు తెలిపారు.

కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలి: కమిషనర్

బొబ్బిలి: నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ పథకం అమలులో భాగంగా కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కమిషనరు లాలం రామలక్ష్మి తెలిపారు. మునిసిపాలిటీలో మురుగు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరిచే కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు.



నెల్లిమర్ల: మాట్లాడుతున్న రవిశేఖర్



గజపతినగరం: మాట్లాడుతున్న గోపాలరాజు



గంట్యాడలో మాట్లాడుతున్న కేఏ నాయుడు



విజయనగరం రూరల్: శంఖారావం ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదితి గజపతిరాజు

'శంఖారావం' విజయవంతం చేయండి

- తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు

జిల్లాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నిర్వహిస్తున్న శంఖారావం కార్యక్రమం విజయవంతంచేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు విజయనగరంలోని అంబేడ్కర్ జంక్షన్ రోడ్డులో, ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని ఎల్.కోట మండలం సోంపురం కూడలిలో ఏర్పాట్లను పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు.

●విజయనగరం రూరల్: విజయనగరంలో శుక్రవారం జరిగే శంఖారావం సభను విజయవంతంచేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు కోరారు. ఈ మేరకు విజయనగరం అంబేడ్కర్ జంక్షన్ రోడ్డులోని భాష్యం స్కూల్ పక్కన గల మైదానంలో నిర్వహిస్తున్న సభ ఏర్పాట్లను నాయకులతో కలిసి అదితి గజపతిరాజు పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐవీపీ రాజు,కనకల మురళీమోహన్, ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, ఆల్తి బంగారు బాబు, బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, వేచలపు శ్రీను, పి.రాజేష్‌వర్మ పాల్గొన్నారు.

●శృంగవరపుకోట/లక్కవరపుకోట:ఎల్.కోటమండలంలోని సోంపురం కూడలిలో శనివారం ఉదయం లోకేశ్ ఆధ్వర్యంలో జరిగే శంఖారావానికి పార్టీ నాయకులు ఏర్పాట్లుచేస్తున్నారు.సోంపురం కూడలిలోని గురువారం సభాస్థలంలో ఏర్పాట్లకోసంనియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రామప్రసాద్ ఆధ్వర్యంలో వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కోట్యాడ వెంకటరమణ మూర్తి,కరెడ్ల ఈశ్వరరావు, రమణమూర్తి, మల్లా రామకృష్ణ, లాలం అర్జునరావులు భూమి పూజ చేశారు.

●నెల్లిమర్ల:రామతీర్థంలో శుక్రవారం జరగనున్న శంఖారావం సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, పార్టీ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పిలుపునిచ్చారు.సభావేదిక వద్ద గురువారం నెల్లిమర్ల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిననాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు కడగలఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బంగార్రాజు, రవిశేఖర్ మాట్లాడారు.సమావేశంలో నాయకులు మహంతి చిన్నంనాయుడు, రాజారావు, లెంక అప్పలనాయుడు, బైరెడ్డి లీలావతి, సత్యనారాయణ, అట్టాడశ్రీధర్, పోతల రాజప్పన్న, కింతాడ కళావతి, తాడ్డి సత్యనారాయణ, బొంతు వెంకటరమణ, కాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

●గజపతినగరం: గంట్యాడలో శుక్రవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఏ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ యువనేత లోకేశ్ చేపట్టనున్న శంఖారావం సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ రాష్ట్ర నాయకుడు వీవీవీ గోపాలరాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎ.లక్ష్మునాయుడు, మన్మథరావు పాల్గొన్నారు.

● గజపతినగరం (గంట్యాడ): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ చేపట్టిన శంఖారావం సభను విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఏనాయుడు,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మర్రాపు సురేష్ కోరారు. గురువారం గంట్యాడలో కేపీఎస్ కళాశాల ఆవరణలో వారు విలేకర్లతో మాట్లాడారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గంట్యాడ గ్రామంలో కేపీఎస్ బీఈడీ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాటుచేశామని చెప్పారు.కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మిడతాన రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడు, వంశీ, కొండపల్లి పైడితల్లి నాయుడు, రొంగలి కృష్ణ పాల్గొన్నారు.

● డెంకాడ: లోకేశ్ శుక్రవారం రామతీర్థంలో నిర్వహించనున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని మాజీఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన గురువారం డెంకాడలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, కుటుంబ సాధికార సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శృంగవరపుకోట: శంఖారావం సభ ప్రాంగణంలో భూమి పూజ చేస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీలో125 కుటుంబాలు చేరిక



బొబ్బిలి కోటలో పార్టీలో చేరిన వారితో బేబీనాయన

బొబ్బిలి:తెర్లాం మండలం నందబలగగ్రామానికి చెందిన 125 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోచేరాయి. స్థానిక దర్బారుమహల్‌లో గురువారంపార్టీలో చేరడంతో నియోజకవర్గ ఇన్‌చార్జి బేబీనాయన వారికీ కండువాలు ఆహ్వానించారు.నందబలగ మాజీ సర్పంచ్ వంజల ఆనంద్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కాగాన కృష్ణ, వేములపల్లి రాము, ముక్కి అనంతరావు, యమ్మలఆనంద్‌విజయరావుతోపాటు నందబలగ,చిననందబలగ గ్రామస్థులు పార్టీలోచేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నర్సుపల్లి వెంకటనాయుడు, వెంకటేష్, అల్లాడ భాస్కరరావు, వాసిరెడ్డి సత్యనారాయణ, నందబలగ ఎంపీటీసీ నూకంనాయుడు, పెదిరెడ్ల కాశినాయుడు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలన్న ఆలోచనతోనే శిక్షణ

శృంగవరపుకోట:పార్టీఇచ్చిన స్ఫూర్తితో పదిమందికి ఉపాధి కల్పించాలన్న ఆలోచనతో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. గురువారం ఎస్.కోట గాయిత్రీదేవి ఆలయం వెనుక ఉన్న కార్యాలయంలో విద్యాసంకల్పంలో భాగంగా ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సు శిక్షణకేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణకు 388 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. టైలరింగ్‌కు 110 మంది, బ్యూటీషియన్ కోర్సుకు 25 మందిని ఎంపికచేశామని తెలిపారు.వీరికి న్యూలైఫ్ సంస్థ ద్వారా మూడునెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తామని చెప్పారు. స్వయం ఉపాధి కల్పించడంలో టీడీపీ ముందుంటుందన్నారు.కార్య క్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, పార్టీ జామి మండలాధ్యక్షుడు లగుడు రవికుమార్, గుమ్మడి భారతి, రెడ్డి పైడిబాబు, జుత్తాడ రామసత్యం, మంగరాజు పాల్గొన్నారు.



ఎస్.కోటలో టైలరింగ్ కోర్సును ప్రారంభిస్తున్న గొంప కృష్ణ

ఉద్యోగుల రేషన్‌కార్డులు తొలగించాలి

రామభద్రపురం: మండలంలోని నాయుడువలసలో ఎనిమిది మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న రేషన్‌కార్డులను తొలగించాలని తెలుగుదేశం నాయకుడు మడక సింహాచలం డిమాండ్‌చేశారు.ఈ మేరకు గురువారం భూసాయివలసలో విలేకరులతో మాట్లాడుతూ వీరంతా అధికార పార్టీకి మద్దతుదారులు కావడంతోనే అధికారులు రేషన్‌కార్డులు కట్ చేయడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదుచేసినా పట్టించు కోవడం లేదని వాపోయారు. తామిచ్చిన దరఖాస్తులకు రశీదు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. కాగా గ్రామంలో విచారణ జరిపి అనర్హులకు రేషన్‌కార్డులు రద్దు చేస్తామని డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు ఆంధ్రజ్యోతికి చెప్పారు.

మట్టి దొంగలను పట్టుకున్న టీడీపీ నాయకులు

బొండపల్లి: గరుడుబిల్లిలో అక్రమంగా మట్టి తరలిస్తున్న దొంగలను టీడీపీ నాయకులు బుధవారం అర్ధరాత్రి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గరుడబిల్లి పాపయ్యమ్మ చెరువులో 7 ట్రాక్టర్లతో 2 జేసీబీలతో తవ్వి అక్రమంగా తరలిస్తున్న మట్టి దొంగలను గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కేఏ నాయుడు గ్రామానికి చెందిన టీడీపీనాయకులు టి.అప్పలనాయుడు, శనపతి శీను, మరికొందరు చెరువులోతవ్వకాన్ని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్‌ఐ లక్ష్మణరావు సిబ్బందితో చేరుకొని ట్రాక్టర్లకు సంబంధించిన గుంకలాంకు చెందిన ముద్దాడ శ్రీను, టుంపల్లి రాంబాబు, కెళ్ల సురేష్, వెన్నెశ్రీను, కొండకరకాం గ్రామానికి చెందిన బొద్దల గణేష్, మీసాల శివ, మీసాల శ్రీనుల ట్రాక్టర్లను, విజయనగరం మండలం గుంకలాం గ్రామానికి చెందిన వెన్నె శ్రీను, గంట్యాడ మండలం గొర్లెపేటకు ధాట్రాజు సత్తిబాబుల జేసీబీలను పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వీరిపై పీడీ, పీపీఏ అక్రమ ప్రవేశం, మట్టి దొంగతనం, సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

రామాలయ నిర్మాణానికి బంగార్రాజు విరాళం

నెల్లిమర్ల: గుషిణి పంచాయితీ మధుర బర్లపేటలో చేపడుతున్న రామాలయం నిర్మాణానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు రూ.50వేలు విరాళం అందజేశారు. గురువారం రామతీర్థంలో తనను కలిసిన ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధి చందక నారాయణరావుకు ఈ మొత్తాన్ని అందజేశారు. పార్టీ నాయకులు సువ్వాడ రవిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె ఒప్పంద జీవోలు ఇవ్వాలి

విజయనగరందాసన్నపేట:రాష్ట్ర ప్రభుత్వం సమ్మె ఒప్పంద జీవోలు తక్షణమే ఇవ్వాలని, నగరపాలక సంస్థలోని పారిశుధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్‌జీతాల బకాయిలు చెల్లించాలని మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్మోహన్‌రావు, కార్యదర్శి భాస్కరరావు కోరారు. బకాయిలు తక్షణమే చెల్లించాలని విజయనగరం నగరపాలక సంస్థ మేనేజరు ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు రజనీ, సూరి, రామవ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే మాకొద్దు.. స్థానికులకే టికెట్ ఇవ్వాలి'

శృంగవరపుకోట రూరల్: ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు టిక్కెట్ ఇస్తే పనిచేయబోమని బహిరంగంగా ప్రకటించిన ఎమ్మెల్సీ వర్గం, తాజాగా ఈవిషయాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ఎమ్మెల్యే మనకొద్దని వివరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. విజయవాడలో ముఖ్యమంత్రి జగన్‌ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఇటీవల కలిశారు. రెండురోజుల అనంతరం గురువారం బొడ్డవరలో మండలంలో ఆయనకు మద్దతుగా ఉన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,ఎంపీపీ, జడ్పీటీసీ ఇతర ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఎమ్మెల్యే మాకొద్దు..స్థానికులకు టిక్కెట్ కేటాయించాలని పర్యటిద్దామని, నియోజకవర్గంలో ప్రతి గ్రామం వెళ్లి ఈకార్యక్రమం చేపట్టాలని పలువురు నాయకులు కోరినట్లు తెలిసింది.

రూ.25 వేల కోట్లు విడుదల చేయాలి

బొబ్బిలి: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షన్‌దారులకు ప్రభుత్వం చెల్లించాల్సిన 25 వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని ఆయా సంఘాల జేఏసీ డిమాండ్‌చేసింది. రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం ఎదుట గురువారం భోజన విరామసమయంలో ఉద్యోగులు జేఏసీ కార్యదర్శి బురిడి రామారావు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కాగా స్థానిక ఎన్‌జీఓహోమ్‌లో జేఏసీ చైర్మన్ జి.సూర్యనారాయణ అధ్యక్షతన జేఏసీ నాయకుల సమావేవం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. అన్ని భాగస్వామ్య సంఘాలతో ఈ నెల 17 న ధర్నా, ర్యాలీని విజయవంతం చేయాలని నిర్ణయించారు. ● కొత్తవలస : తమసమస్యలను పరిష్కరించాలని ఏపీఎన్జీవోలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో భోజన విరామ సమయంలో అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలును పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు.

పశుగ్రాసంపై శ్రద్ధ వహించండి

లక్కవరపుకోట: పశువులకు వేసవిలో పశుగ్రాసంపై ముందస్తు శ్రద్ధ వహించాలని మండల పశువైద్యాధికారి కె.గాయత్రి తెలిపారు. గురువారం రంగారాయపురంలో పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు పశుగ్రాసంపై అవగాహన కల్పించారు.

వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

కొత్తవలస: వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైపోయిందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఆరోపించారు. గురువారం కొత్తవలస జడ్పీ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఇదే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థ ఉండదన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడానికి ఉపాధ్యాయులే ముఖ్య కారణమని, అలాంటివారికి తీరని అన్యాయం జరిగిందన్నారు.

ఉపాధ్యాయుడిని నియమించరూ..

● మూడేళ్లుగా చదువుకు దూరమవుతున్న పి.ఆమిటి విద్యార్థులు
● పాఠశాల ఎదుట గ్రామస్థుల ఆందోళన

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని పి.ఆమిటి గ్రామం లోగల ప్రభుత్వ ద్రవ్య సహాయక (ఎయిడెడ్) ప్రాథమిక పాఠశాల మూడేళ్లగా మూతబడింది. గ్రామంలోని విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. అయినా అధికారులు, ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ పాఠశాలలో గతంలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహించేవారు. అందులో ఒకరు 2021లో రిటైర్ అయిపోగా, మరొకరు అదే ఏడాది మరణించారు. అప్పటి నుంచి ఈ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించలేదు. దీంతో గ్రామంలోని విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారు. కొంతమంది అదే పంచాయతీలోని పక్క గ్రామమైన గోపాలపురం గ్రామ పాఠశాలకు వెళ్తున్నారు. ఇదిలా ఉండగా, తమ గ్రామంలో ఉన్న ఎయిడెడ్ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు సర్పంచ్ తాడంగి దమయంతి ఆధ్వర్యంలో గురువారం ఆ పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. ముందుగా గ్రామంలో గ్రామస్థులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, అక్కడి నుంచి వినతిపత్రం అందజేసేందుకు సచివాలయం వద్దకు వెళ్లారు. గ్రామంలో విద్యార్థులకు ప్రాథమిక విద్య అందడం లేదని సర్పంచ్ తెలిపారు. 22 మంది విద్యార్థులను ప్రతిరోజూ గోపాలపురం గ్రామానికి పంపించి చదివిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులను నియమించాలని ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆమె వాపోయారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుడిని నియమించి, తమ పిల్లలకు చదువు చెప్పించాలని గ్రామస్థులు కోరారు.



ఉపాధ్యాయుడిని నియమించాలని ఆందోళన చేస్తున్న పి.ఆమిటి గ్రామస్థులు, విద్యార్థులు

డంపింగ్ యార్డును తరలించాల్సిందే

● పాలకొండ 20వ వార్డు వాసుల ఆందోళన



ర్యాలీ చేస్తున్న నగర పంచాయతీ 20వ వార్డు వాసులు

పాలకొండ: పాలకొండ నగర పంచాయతీ 20వ వార్డు పరిధిలోని తెలుకవాని చెరువు గట్టుపై తాత్కాలికం పేరుతో ఏర్పాటుచేసిన డంపింగ్‌యార్డును తరలించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మూడు వార్డు ల ప్రజలు ర్యాలీగా నగర పంచాయతీ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ సర్వేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ర్యాలీలో వైసీపీ నాయకుడు సూర్యనారాయణ, సీఐటీయూ నాయకుడు దావాల రమణారావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టిబాబు, సీఐటీయూ నేత రమణారావు, జనసేన నాయకుడు సత్తిబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 2020లో ఆనాటి మున్సిపాలిటీ అధికార యంత్రాంగం తాత్కాలికంగా నెల రోజులు మాత్రమే అని ప్రజలకు ఒప్పించి డంపింగ్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఇంతవరకు తరలించకపోవడం శోచనీయమన్నారు. పట్టణంలోని 1, 2, 20 వార్డుల ప్రజలు ఈ డంపింగ్‌యార్డు వల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఎన్నిమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించి నా ఫలితం లేదన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికార యంత్రాంగం, పాలకవర్గం జోక్యం చేసుకుని డంపింగ్‌యార్డును తరలించాలని, లేకుంటే పట్టణ పౌరులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

శివరాత్రి జాతరకు ఏర్పాట్లు

● గుంపకు వెళ్లేందుకు బస్సు రూట్ల పరిశీలన



గుంపకు బస్సులు నడిపేందుకు రూట్‌ను పరిశీలిస్తున్న డిపో మేనేజర్ దుర్గా

కొమరాడ: మండలంలో నాగావళి, జంఝావతి సంగమంలో వెలసిన గుంప సోమేశ్వర ఆలయం వద్ద మహా శివరాత్రికి జరిగే జాతరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేపడుతుంది. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్‌వీఎస్ దుర్గా బస్సులు నడిపే రూట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో గంగరేగువలస వయా గుంప మీదుగా నడపాలా లేక కోటిపాం కాలనీ మీదుగా గుంప ఆలయానికి బస్సులు ఏర్పాట్లు చేయాలా అన్న దానిపై పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. అయితే రహదారులకు ఇరువైపులా తుప్పలు పెరగడంతో బస్సులు వెళ్లేందుకు కొంత ఇబ్బందులు ఉన్నాయని, వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలని సర్పంచ్‌కు కోరారు. మరోమారు పరిశీలన చేసి బస్సులు ఏ రూటులో నడపాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు.

డిమాండ్లు నెరవేర్చాలి

● నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగుల నిరసన



ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

గరుగుబిల్లి: ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గత నాలుగున్నరేళ్లకు పైగా డీఏలు, పీఆర్‌సీ, పీఎఫ్, డీఏ ఎరియర్స్, సరెండర్ లీవులు, సీపీఎస్ రద్దు చేయాలని పోరాటం చేస్తున్నా స్పందన లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 20న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన, అలాగే 27న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహణకు సిద్ధమవుతామని చెప్పారు. పలు సమస్యలపై 11 దఫాలు చర్చలు జరిపినా ఫలితం లేదని వాపోయారు. ఈ నిరసనలో కార్యాలయ ఏవో ఎస్.అర్జునరావు, సీనియర్ సహాయకులు రవిరామప్రసాద్, సిబ్బంది కులశేఖర్, జి.కృష్ణప్రసాద్, జి.ప్రవీణ్, ఎ.శ్రీకాంత్‌నాయుడు, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమా నిలిపివేత

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన గురువారం నిలిపివేశారు. కోర్టు ఆదేశాల మేరకు సినిమాను నిలిపివేయాలని థియేటర్ యాజమాన్యానికి అధికారులు నోటీసులు జారీ చేయడంతో ప్రదర్శన నిలిచిపోయింది. అయితే సినిమా ప్రదర్శన జరుగుతుండగా మధ్యలో ఆపేసి ప్రేక్షకులను బయటకు పంపించారు. ఇది తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు థియేటర్ వద్దకు వచ్చి నిరసన చేపట్టారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర మాట్లాడుతూ కోర్టు ఆదేశాలను గౌరవిస్తామని, కానీ సినిమా ప్రదర్శన జరుగుతుండగానే మధ్యలో ప్రేక్షకులను పంపేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలను థియేటర్ వద్ద నోటీసులో ప్రదర్శించాలన్నారు.

విద్యుత్ సరఫరా నిలుపుదల

భామిని: మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తూరు నుంచి భామిని వచ్చే 33 కేవీ విద్యుత్ లైన్ జంగిల్ క్లియరెన్స్ చేసిన సందర్భంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. ● **వీరఘట్టం:** వీరఘట్టం నవగాం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈఈ బాబ్జీ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

సూర్య భగవానునికి అభిషేకాలు



అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

పార్వతీపురంటౌన్: మాఘమేళా శ్రీసూర్య వైభవాల్లో భాగంగా గురువారం స్థానిక శ్రీ సూర్యపీఠంలో స్వామివారికి పీఠాధిపతి నరహరశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సకల దేవతలకు స్వర్ణ కమలార్చన, సహస్ర కలశాభిషేకాలు నిర్వహించారు.

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

పార్వతీపురంటౌన్: విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఆర్కే జూనియర్ కళాశాల డైరెక్టర్ పి.రామకృష్ణ అన్నారు. గురువారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో జరిగిన ఇంటర్ విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణాయుతమైన విద్యను అభ్యసించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి.

మాట తప్పిన మోదీ సర్కార్

పాలకొండ: కేంద్రం రైతు డిమాండ్లను నెరవేర్చే వరకు తమ అవార్డులను వెనక్కి తీసుకోవాలని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతుల పోరాటానికి భయపడిన ప్రధాని మోదీ.. రైతులకు క్షమాపణ చెప్పి నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి మోసగించారన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చెరువుల ఆక్రమణపై చర్చకు సిద్ధం

● ఎమ్మెల్యేకు సవాల్ విసిరిన విజయచంద్ర



మాట్లాడుతున్న విజయచంద్ర

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: పార్వతీపురం పట్టణంలో చెరువుల ఆక్రమణపై చర్చకు సిద్ధమా.. అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర సవాల్ విసిరారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చెరువులను సంయుక్తంగా పరిశీలించి ఆక్రమణలు ఏ పార్టీకి చెందిన వారివైనా జేసీబీతో తొలగించేద్దాం అందుకు సిద్ధమేనా అని విజయచంద్ర అన్నారు. 'నా తండ్రిని తీసుకుని నర్సిపురం సర్పంచ్ పదవి కోసం మీ దగ్గరకు వచ్చానని, అబద్ధం ఆడడం దారుణం' అన్నారు. పార్వతీపురం ప్రాంతంలో జగనన్న కాలనీలో మంజూరు చేసిన ఇళ్ల స్థలాల పట్టాలపై బహిరంగంగా చర్చిద్దామన్నారు. మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు తమ పదవీకాలంలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపించడంపై ఆయన మండిపడ్డారు. ధైర్యం ఉంటే ఆ ఆరోపణలకు ఆధారాలు చూపించాలన్నారు. తాను అక్రమంగా కోట్లు సంపాదించానని ఎమ్మెల్యే ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేదలకు కాకుండా ట్రస్టులకు పట్టాలు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ కౌన్సిలర్ నారాయణరావు మాట్లాడుతూ తనకు ఎక్స్ ఆర్మీ ఉద్యోగిగా ప్రభుత్వం మంజూరు చేసి స్థలాన్ని తాను ఆక్రమించుకున్నట్టు చేసిన ఆరోపించడం తగదన్నారు. అది ఆక్రమణ అని రుజువయితే గిరిజనులకు పంచేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. టీడీపీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొట్టాపు వెంకట్‌నాయుడు మాట్లాడుతూ నారా లోకేశ్ వచ్చిన సందర్భంగా దళితులు వ్యక్తం చేసిన ఆవేదనను వివరించారు. శంఖారావం సభలో లోకేశ్ ఏదో ఒక మాట దొర్లితే దానిపై కూడా ఎమ్మెల్యే మాట్లాడడాన్ని ఖండిస్తున్నామని విజయచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోనుదేవి చంద్రమౌళి, బడే గౌరునాయుడు, పి.సత్యనారాయణ, బార్నాల సీతారాం, పెంట సత్యం, గురజాన చంద్రమౌళి, మజ్జి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ సేవలకు ఎదురుచూపు

● ఉదయం 11 గంటల వరకు రాని సిబ్బంది
● ఆగ్రహ వ్యక్తం చేసిన పి.ఆమిటి ప్రజలు

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని పి.ఆమిటి గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ ఆలస్యంగా రావడంపై సచివాలయ పరిధిలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉదయం పలువురు వివిధ పనులపై సచివాలయానికి చేరుకున్నారు. 11 గంటలు అయ్యేసరికి పంచాయతీ కార్యదర్శి కిషోర్‌కుమార్, వీఆర్వో గౌరమ్మ తప్ప ఏ ఒక్క సిబ్బంది కూడా విధులకు రాలేదు. దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏరోజూ సమయానుకూలంగా రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల గత మూడేళ్ల నుంచి మూత పడిందని, ఈ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరేందుకు సర్పంచ్‌తో పాటు ప్రజలు గురువారం ఉదయం సచివాలయం వద్దకు వెళ్తే, సిబ్బంది కాన రాలేదు. దీంతో వారు వినతి పత్రం ఇవ్వకుండానే వెనుదిరిగారు. సిబ్బంది ఇంత ఉదాసీనంగా వ్యవహరించడం ఏమిటని గ్రామస్థులు ఆగ్రహించారు.

పంచాయతీల ప్రణాళికలపై దృష్టి సారించాలి

● పార్వతీపురం డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణరావు



మాట్లాడుతున్న నాగభూషణరావు

గరుగుబిల్లి: పంచాయతీల అభివృద్ధికి అవసరమైన ముందస్తు ప్రణాళికలపై దృష్టి సారించాలని పార్వతీపురం డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.నాగభూషణరావు ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించిన ప్రాప్తికి పూర్తి స్థాయిలో వివరాలను గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. సమస్యలు గుర్తించిన మేరకు ప్రణాళికలను పీఎఫ్ఎంఎస్‌లో ఆన్‌లైన్ చేయాలన్నారు. అలాగే పంచాయతీల నుంచి చెల్లింపులు చేసే సమయంలో నూతన నిబంధనలు పాటించాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం నిబంధనలు ధిక్కరించే వారిపై చర్యలు తప్పవన్నారు. అనంతరం డీఆర్‌పీ ఎ.గణపతిరావు గ్రామ స్వరాజ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఎల్.గోపాలరావుతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తి నివారణకు చర్యలు చేపట్టాలి

● డీఎంవో జగన్మోహన్‌రావు



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంవో

సాలూరు: దోమల వ్యాప్తి నివారణకు చర్యలు చేపట్టి, జ్వరాలు ప్రబలకుండా చూడాలని జిల్లా మలేరియా అధికారి టి.జగన్మోహన్‌రావు సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలను, ప్రాంతీయ ఆసుపత్రి ల్యాబ్‌లను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజూ ఎంత మంది రోగులు వస్తున్నారు, వారి ఆరోగ్య సమస్యల వివరాలను రికార్డుల్లో పరిశీలించారు. దోమల ఆవాస ప్రదేశాలను గుర్తించి వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్‌లో అప్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పలువురు వైద్యులు ఉన్నారు. అనంతరం ఆయన దోమల నివారణ చర్యలకు మున్సిపల్ కమిషనర్ పి.ప్రసన్నవాణితో మాట్లాడారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

● పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వరి



ఉల్లిభద్రలో ఆరు గ్యారెంటీల కార్డులను అందిస్తున్న జగదీశ్వరి

గరుగుబిల్లి: తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి అన్నారు. టీడీపీ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల కిట్లను మండలంలోని ఉల్లిభద్ర గ్రామంలో ఆమె గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. శంఖారావం బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సూచించిన మేరకు కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎ.మధుసూదనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎం.పురుషోత్తంనాయుడు, దొంకాడ రామకృష్ణ, అంబటి రాంబాబు, పి.పూర్ణచంద్రరావు, వి.దివాకర్, యడ్ల శ్రీనివాసరావు, కె.అరుణ్‌కుమార్, ఎం.నారాయణస్వామి, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

న్యాణ్యమైన భోజనం పెట్టాలి



నిర్వాహకులను ఆదేశిస్తున్న అధికారులు

కురుపాం: ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల కు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో ఆకలితో ఇంటికి వస్తున్నారని కొంతమంది తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంఈవోలు సత్యనారాయణ, రాధాకృష్ణమూర్తి, సీఆర్పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్.. గురువారం ఆ పాఠశాలను సందర్శించారు. ఎండీఎం నిర్వాహకులతో మాట్లాడగా, తమకు బుధవారం కుళ్లిన గుడ్లు ఇచ్చినందున పారబోశామని వారు తెలిపారు. ఈసందర్భంగా ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ రేపటి నుంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు 15 రోజులపాటు ప్రత్యేకంగా సీఆర్పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో టీం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతిరోజూ పిల్లలకు భోజనం వడ్డించే సమయంతో ఈ టీం రుచి చూసిన తర్వాతే వడ్డించేలా చూస్తామని తెలిపారు. అప్పటికీ సక్రమంగా వండకపోతే వారిపై చర్యలు తప్పవన్నారు.

క్లుప్తంగా..

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని మృతదేహం

భామిని: మండలంలోని బత్తిలి బస్టాండు వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి గురువారం మృతిచెందాడు. మధ్యాహ్నా సమయంలో విగతజీవిగా పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు స్థానిక వీఆర్వోకు సమాచారం అందించారు. వీఆర్వో పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ కాంతారావు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచారు. ఈ మృతదేహాన్ని గుర్తుపట్టిన వారు బత్తిలి ఎస్ఐ (6309990884)కు సంప్రదించాలని ఏఎస్ఐ సూచించారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

గరుగుబిల్లి: తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని దేవాలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ డాక్టర్ డి.పారినాయుడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో ఆలయ పునర్నిర్మాణానికి విశాఖకు చెందిన మునగపాటి వైష్ణవి మొదటిగా రూ.20లక్షలు, అలాగే పలు విగ్రహాలు, సామగ్రి అందించారని చెప్పారు. వైష్ణవి ప్రోత్సాహంతో మ్యాట్రిక్స్ ప్రతినిధి సుబ్బరాజు కుటుంబ సభ్యులతో పాటు కంపెనీ ప్రతినిధులు రూ.10లక్షలు విరాళంగా అందించారన్నారు. ఈ మేరకు నేరుగా అభివృద్ధి సేవా ట్రస్ట్ ఖాతాలో జమ చేశారని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్న వైష్ణవి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

కిషోర్ చంద్రదేవ్ టీడీపీకి రాజీనామా

కురుపాం/కురుపాం రూరల్: కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్‌చంద్రదేవ్ టీడీపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కురుపాంలోని తన కోటలో గురువారం రాత్రి ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. టీడీపీ కేంద్రంలోని బీజేపీతో చర్చలు జరపడం, రాబోయే ఎన్నికల్లో కలిసి ముందుకు వెళ్లేందుకు ప్రణాళికలు రచించడం ఇష్టం లేకనే తాను రాజీనామా చేస్తున్నానని ఆయన తెలియజేశారు. ఐదు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో ఇటువంటి రాజకీయాలు చూడలేదన్నారు.

అభివృద్ధిపై చర్చకు రండి

సాలూరు: గత టీడీపీ హయాంలో ఎంత అభివృద్ధి చేశారో చర్చకు రావాలని డిప్యూటీ సీఎం రాజన్నదొర సవాల్ విసిరారు. సాలూరులోని తన నివాసంలో గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ యువనేత లోకేశ్ తనపై తప్పుడు విమర్శలు చేస్తే అట్రాసిటీ కేసు పెడతానని ఆయన హెచ్చరించారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆయన తోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యల కొలువు

● ఇబ్బందులు పడుతున్న సిబ్బంది ● దృష్టి సారించని అధికారులు

గరుగుబిల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌకర్యాలు లేక సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు ఎమ్మార్సీ భవనాలకు మరుగుదొడ్ల సౌకర్యాలు లేని దుస్థితి ఏర్పడింది. గతంలో నిర్మించిన భవనాలు అధికంగా శిథిలావస్థకు చేరుకున్నాయి. కార్యాలయాలకు ఆనుకుని ఉన్న మరుగుదొడ్లు భయంకరంగా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నాడు-నేడు నిధులు మంజూరు చేసింది. అయితే ప్రధానంగా మండల వనరుల కేంద్రాలకు అవసరమైన భవనాలు, మరుగుదొడ్లుపై దృష్టి సారించడం లేదు. తహసీల్దార్, ఎంపీడీవో, పశు వైద్య కేంద్రం, ఎమ్మార్సీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షా కాలంలో సిబ్బంది విధులు నిర్వహించలేని పరిస్థితిలో ఉంటారు. శ్లాబు నుంచి వర్షపు నీరు నేరుగా కార్యాలయంలో పడడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్లు అధ్వానంగా తయారవ్వడంతో సిబ్బంది బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. విధులు నిర్వహణకు వచ్చే స్త్రీలకు అసౌకర్యంగా ఉంది. సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు చొరవ చూపాలని కోరుతున్నారు.



శిథిలావస్థలో ట్యాంకు



మండల కేంద్రంలోని ఎమ్మార్సీ మరుగుదొడ్ల దుస్థితి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం

ఎమ్మార్సీ భవన ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. ఎమ్మార్సీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. దాతల సహకారంతో కొంతమేర మరమ్మతులు చేపట్టాం. మరుగుదొడ్లు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా నిధుల సమస్య నెలకొంది. నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. మంజూరైతే నిర్మాణానికి చర్యలు చేపడతాం.

- ఎన్.నాగభూషణరావు, ఎంఈవో, గరుగుబిల్లి

ఒడిశా

సంక్షేమ పథకాలపై అవగాహన



గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

రాయగడ: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సంప్రదాయ కళారూపాలతో గ్రామాల్లో అవగాహన కలిస్తున్నారు. జిల్లా పౌర సంబంధ, సాంస్కృతిక శాఖల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన బ్లాక్ ఆర్ట్ కల్చరల్ ఫెడరేషన్ కళాకారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. బిజూ ఆరోగ్య సంక్షేమ యోజన, పంటల బీమా, మధుబాబు పింఛన్, లక్ష్మీబస్సు పథకం, 5టీ పాఠశాల విజ్ఞానం, అమో ఒడిశా నవీన్ ఒడిశా వంటి 15 పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని, కళాకారులను ప్రోత్సాహించారు.

కళాశాలలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

రాయగడ: 'సువా ఓ'లో భాగంగా రాయగడ స్వయం ప్రతిపత్తి కళాశాలలో నిర్వహించి న రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ బాబిలత షారాఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 28 యూనిట్ల రక్తం సేకరించినట్టు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వి.లోకనాథ రాజు, నవీన్ తెలిపారు. కళాశాల అధ్యాపకులు ఏ.శ్రీనివాస్, వైవీ సాయిమాధవి, ఉదయ్‌నాయక్ తదితరలు పాల్గొని సహకరించారు.